ప్రజా సమస్యలు పరిష్కరించండి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

మల్కాజిగిరి: ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ సత్య రాఘవేంద్రకాలనీ, లంబాడీ బస్తీలోని సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు ఎమ్మెల్యేను శనివారం క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను మార్చాలని, వీధిదీపాలు లేనిచోట ఏర్పాటు చేయాలని, కనీస నీటి అవసరాల కోసం బోర్లు వేయాలని, దోమల నివారణకు ఫాగింగ్, సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు. కమల, మాన్య, విజయ్‌కుమార్, భాస్కర్, శ్రీకాంత్, పవన్ పాల్గొన్నారు.

మందకృష్ణకు సన్మానం



మందకృష్ణ మాదిగను సన్మానిస్తున్న దృశ్యం

మల్కాజిగిరి: పద్మశ్రీ అవార్డు గ్రహీత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణమాదిగను మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వినయ్ మాట్లాడుతూ.. వర్గీకరణకు అలుపెరగని పోరాటం చేయడమే కాకుండా అన్ని వర్గాల సమస్యలపై పోరాడిన ఘనత మందకృష్ణకు దక్కిందన్నారు. కొల్లి నాగేశ్వర్, జయహరి, పండు, ఉపేందర్ పాల్గొన్నారు.

అంజన్నకు ప్రత్యేక పూజలు



మల్కాజిగిరి: మారుతీనగర్ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఆషాడ మాసం తొలి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అభిషేకం, సింధూర అలంకరణ, అర్చనాది పూజా కార్యక్రమాలు అర్చకులు శ్యామ్‌ప్రసాద్‌శర్మ నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

మురుగు సమస్యను పరిష్కరించండి !



వరంగల్ హైవే పక్కనే పారుతున్న మురుగు

మేడిపల్లి: పీర్జాదిగూడ వరంగల్ హైవే బాంటియా షోరూం ఎదురు రోడ్డులో రహదారిపై గత కొద్ది రోజులుగా మురుగు ప్రవహిస్తుండటంతో స్థానికులు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ అధికారులు పట్టించుకుని రహదారిపై పారుతున్న మురుగు సమస్యను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అన్నపూర్ణ క్యాంటీన్ పేరు మార్పును వ్యతిరేకిస్తూ నిరసన

కాప్రా: అన్నపూర్ణ క్యాంటీన్ (రూ.5 రూపాయల భోజనం) పేరును కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా క్యాంటీన్ పేరుగా మారుస్తూ.. తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శనివారం జీహెచ్‌ఎంసీ హెడ్ ఆఫీస్ ట్యాంక్‌బండ్ వద్ద ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్‌ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఏఎస్‌రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్‌రెడ్డి, కార్యదర్శి కుమారస్వామి, షేర్ మణెమ్మ, బద్రుద్దీన్, బాలరాజ్, రహీమ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి

అల్వాల్: యాప్రాల్‌లోని రంగనాథస్వామి ఆలయ కమ్యూనిటీహాల్‌లో రోటరీ ఫౌండేషన్ గ్లోబల్ గ్రాంట్స్ ప్రాజెక్టులో భాగంగా రోటరీ తపాడియా చారిటబుల్ డయగ్నస్టిక్‌ను రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ శరత్‌చౌదరి ప్రారంభించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ.. రోటరీ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య పరీక్షలు అందించే లక్ష్యంతోనే డయగ్నస్టిక్ సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రోటరీ క్లబ్ సభ్యులు అమర్‌దీప్‌సింగ్, నిధిఆనంద్, మోస్, డ్యూరన్ హ్యోమ్స్, వివేక్ టిబ్రివాలా, బాబాకిషోర్, వెంకటరాజు, ప్రభాకర్, టపాడియా, సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

‘ముంపు’ తప్పేనా?

- గౌతంనగర్ డివిజన్‌లో రూ. 26 లక్షలతో నాలాల పూడికతీత
- ఈనెల చివరి వరకు పూర్తి చేస్తామంటున్న అధికారులు



మల్లికార్జుననగర్‌లో పూడికతీత పనులు చేపడుతున్న సిబ్బంది

గౌతంనగర్: గౌతంనగర్ డివిజన్ పరిధిలోలోని నాలాల పూడికతీత పనులు కొనసాగుతున్నాయి. పలుచోట్ల వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమల, ఈగల వృద్ధి పెరిగింది. నివాసాలను ఆనుకుని ఓపెన్ నాలాల్లో మురుగు పారుతోంది. రోడ్డు మధ్యలో డ్రైనేజీలు సైతం ఉండటంతో వ్యర్థాలు అడ్డంకిగా మారి, వర్షం పడిన ప్రతిసారి వరద ఇళ్లలోకి చేరడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

పూడికతీత ప్రాంతాలు..

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని న్యూ అండ్ ఓల్డ్ మిర్జాల్‌గూడ, రాజానగర్, రాజాశ్రీనివాసనగర్, వెంకటాద్రినగర్, మల్లికార్జుననగర్, జ్యోతినగర్, ఇందిరానెహ్రూనగర్, గోపాల్‌నగర్, జేఎల్‌ఎన్‌ఎస్‌నగర్, న్యూ వెంకటేశ్వరనగర్, రామాంజనేయనగర్, గౌతంనగర్, దయానందర్ తదితర ప్రాంతాల్లో గత కొద్దిరోజుల క్రితం రూ.26 లక్షలతో నాలాలు, భూగర్భ డ్రైనేజీల పూడికతీత పనులను ప్రారంభించారు. ప్రస్తుతం నాలాల పూడికతీత పనులు నత్తనడకగా కొనసాగుతున్నాయని, ఆయా ప్రాంతాల ప్రజలు చెబుతున్నారు. ఈనెలాఖరు వరకు పూర్తిచేస్తామని అధికారులు వివరించారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి



సంబంధిత కాంట్రాక్టర్లు, సిబ్బంది నాలాల పూడికతీత పనులు సకాలంలో పూర్తి చేయాలి. నామమాత్రంగా పనులు చేపడుతున్నారని ప్రజల నుంచి విమర్శలున్నాయి. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా నాలాల పూడికతీత పనులు చేపట్టాలి.

– సునీత, కార్పొరేటర్ గౌతంనగర్

పనులు పర్యవేక్షిస్తున్నాం.



డివిజన్‌లో కొనసాగుతున్న నాలాల పూడికతీత పనులు సక్రమంగా జరుగుతున్నాయి. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూడికతీత పనులు జరుగుతున్నాయి. పనులను ప్రతిరోజూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం.

– దివ్యజ్యోతి, మల్కాజిగిరి సర్కిల్ ఏఈ

ఆరోగ్యవంతమైన జీవితానికి వ్యాయామం చేయాలి



ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్

బోడుప్పల్: ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతమైన జీవితం కోసం వ్యాయామం చేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. బోడుప్పల్‌లోని సిమ్ లయన్ పైలెట్స్ స్టూడియో ప్రారంభోత్సవానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఫిట్‌నెస్‌తో పాటు ఆరోగ్యవంతంగా ఉండేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతంగా ఉండేందుకు వ్యాయామం, యోగా, వాకింగ్ చేయాలన్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీతో ఉన్న పైలెట్స్ స్టూడియోను ఏర్పాటు చేశారన్నారు. సిమ్ లయన్ పైలెట్స్ స్టూడియో చైర్మన్ జయసింహాగౌడ్, టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్‌యాదవ్, మాజీ మేయర్ అజయ్‌యాదవ్, బీఆర్‌ఎస్ నేతలు రాగిడి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నర్సింహారెడ్డి, బీ - బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిశోర్‌గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి



ఎన్‌సీసీ యూనిట్‌ను ఆవిష్కరిస్తున్న లెఫ్టినెంట్ కల్నల్

మల్లాపూర్: విద్యార్థులు విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని లెఫ్టినెంట్ కల్నల్– 1 బెటాలియన్ కేఎస్.పాండ్యన్ అన్నారు. శనివారం నాచారం సుప్రభాత్ మోడల్ హైస్కూల్‌లో ఎన్‌సీసీ రైసింగ్ డే, ఇన్వెస్టిచర్ సెర్మనీ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లెఫ్టినెంట్ కల్నల్ పాండ్యన్ హాజరై విద్యార్థులకు బ్యాడ్జ్‌లను అందజేశారు. అనంతరం ఎన్‌సీసీ యూనిట్‌ను ప్రారంభించారు. అకడమిక్ డైరెక్టర్ సంపత్‌రెడ్డి, అడ్మిన్ డైరెక్టర్ నరేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు భానువిశాల్, అడ్మిన్ ఆఫీసర్ సీహెచ్. ఆశాలత తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానం, ధర్మానికి చిహ్నం మహాబోధి వృక్షం



బుద్ధవనాన్ని ప్రారంభించిన డాక్టర్ సౌమ్యమిశ్రా, ఐపీఎస్ అధికారులు

జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా

కుషాయిగూడ: జ్ఞానం.. ధర్మానికి చిహ్నం మహాబోధి వృక్షమని, జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా అన్నారు. శనివారం చర్లపల్లి ఖైదీల వ్యవసాయక్షేత్రంలో ఏర్పాటు చేసిన బుద్ధవనాన్ని ఆమె పలువురు ఐపీసీఎస్, రిటైర్డ్ ఐపీఎస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారితో కలిసి బుద్ధవనంలో మహాబోధి వృక్షాన్ని నాటారు. ఖైదీల సంస్కరణలతో పాటు జైళ్లలో శాంతి పెంపొందించాలనే చొరవతో బుద్ధవనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ప్రయత్నంలో భాగంగానే బుద్ధుడు జ్ఞానోదయం పొందిన మహాబోధి వృక్షాలను నాటినట్లు స్పష్టం చేశారు. అనంతరం అధికారుల బృందంతో కలిసి చర్లపల్లి కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా జైళ్లశాఖ చేపడుతున్న ఖైదీల సంస్కరణలతో పాటు జైలు పరిశ్రమలు, ఉత్పత్తులను వారికి వివరించారు. అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హోంగార్డ్స్, ఉమెన్ సేఫ్టీ స్వాతిలక్రా ఐపీఎస్, అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ సీఐడీ చారుసిన్హా, రిటైర్డ్ ఐపీఎస్ అరుణ బహుగుణ, స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఐజీ సుమతి బాడుగుల, ఐపీఎస్ అధికారులు ఎన్.శ్వేత, పీవీ.పద్మజారెడ్డి, సింధుశర్మ, రక్షిత కె.మూర్తి, స్నేహ మెహ్రాతో పాటుగా జైళ్లశాఖ ఐజీ మురళీబాబు, డీఐజీలు శ్రీనివాస్, సంపత్, జైలు పర్యవేక్షణాధికారి శివకుమార్‌గౌడ్, హార్టికల్చర్ అధికారి అరుణజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

డీజీ దృష్టికి పెండింగ్ సమస్యలు..

కుషాయిగూడ: చాలా ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న చర్లపల్లి డివిజన్‌కు చెందిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైళ్లశాఖ డీజీ డాక్టర్ సౌమ్యమిశ్రా దృష్టికి తీసుకెళ్లారు. శనివారం చర్లపల్లి ఓపెన్ ఎయిల్‌జైల్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు ఆమెను కలిసిన ఎమ్మెల్యే సమస్యను వివరించారు. చర్లపల్లి జైల్ సమీపంలోని రెడ్డికాలనీ, భగవాన్‌కాలనీ, కృష్ణనగర్ కాలనీ, ఎంఆర్‌ఆర్ కాలనీలకు సంబంధించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, స్టామ్‌వాటర్ లేన్ల నిర్మాణాలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. జైళ్లశాఖ నుంచి అనుమతులిస్తే ఈ కాలనీలకు సంబంధించిన సమస్య తీరుతుందని, అందుకు సహకరించాలని ఆమెను కోరారు. ఈ విషయాన్ని హోంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవిగుప్తా దృష్టికి తీసుకెళ్లామని చెప్పారు. అనుమతులిస్తే యూజీడీ, స్టామ్ వాటర్ లేన్ల నిర్మాణాలు చేపడతామన్నారు. సానుకూలంగా స్పందించిన డీజీ సౌమ్యమిశ్రా అధికారులతో చర్చించి అనుమతులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ నేతలు నేమూరి మహేష్‌గౌడ్, కాలనీవాసులు భూంరెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, జీవన్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి తదితరులున్నారు.



డీజీకి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

సోషల్ మీడియాలో అసత్య ప్రచారం.. వ్యక్తిపై కేసు

మేడిపల్లి: మేడిపల్లి ప్రెస్‌క్లబ్ వ్యక్తులపై సోషల్ మీడియాలో అసత్యప్రచారం చేస్తున్న ఓ వ్యక్తిపై కేసు నమోదు చేసిన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లి ప్రెస్‌క్లబ్ అంతర్గత అంశాలపై సోషల్ మీడియా నెట్‌వర్క్‌లో దుష్ప్రచారం చేస్తూ.. పోస్టు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు ఉంటాయని మేడిపల్లి ఇన్‌స్పెక్టర్ గోవిందరెడ్డి స్పష్టం చేశారు.

వివాహిత ఆత్మహత్య

అల్వాల్: ఉరేసుకుని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన నేరెడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరెడ్‌మెట్ వెస్ట్ కృష్ణనగర్‌లో నివసించే భరత్‌కుమార్, భార్గవి (30)లకు 2024లో పెద్దల సమక్షంలో ప్రేమ వివాహం జరిగింది. భరత్‌కుమార్ చేసిన అప్పుల విషయంలో భార్యభర్తల మధ్య గొడవ జరుగుతుండేది. ఈనెల 27న ఇంట్లో గొడవ జరగడంతో భర్త ఇంటి బయట పడుకోగా.. భార్య ఇంట్లో నిద్రకు ఉపక్రమించింది. 28న ఉదయం లేచిన అతడు డోర్ కొట్టగా.. ఆమె స్పందించకపోవడంతో తలుపులు పగులగొట్టి చూడగా.. సీలింగ్ ఫ్యాన్‌కు చున్నీతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీపీఐ ఇంటింటి ప్రచారం

బోడుప్పల్: భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర 4వ మహాసభల విరాళం కోసం శనివారం ఇంటింటి కార్యక్రమాన్ని చేపట్టింది. వీరారెడ్డి కాలనీలో ఇంటింటికీ తిరిగి సీపీఐ పోరాటాలను గురించి వివరించారు. జిల్లా కార్యవర్గసభ్యులు రచ్చ కిషన్, లక్ష్మి, మండల సహాయ కార్యదర్శులు సీహెచ్. మాధవి, నాగరాజు, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ప్రమీల, ఇస్తారి, సోమరాజు పాల్గొన్నారు.

ఆత్మీయ స్వాగతం.. వీడ్కోలు

కుషాయిగూడ: మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కోర్టుకు బదిలీపై వచ్చిన న్యాయమూర్తులకు బార్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికారు. బదిలీ అయిన న్యాయమూర్తులకు వీడ్కోలు పలికారు. కూకట్‌పల్లి , కరీంనగర్ కోర్టుల నుంచి వచ్చిన న్యాయమూర్తులు తిరుపతి, సరళ, సురేఖలకు స్వాగత సత్కారం చేశారు. మల్కాజిగిరి కోర్టు నుంచి మిర్యాలగూడ కోర్టుకు బదిలీ అయిన న్యాయమూర్తి అరుణ్‌తేజ్‌కు ఆత్మీయ వీడ్కోలు చెప్పారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అమరేందర్‌రెడ్డి వారిని ఘనంగా సత్కరించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎస్.ఎన్.శ్రీదేవి, సివిల్ జడ్జ్ సత్తు రవీందర్‌తో పాటు బాపిరెడ్డి, మాధవి, ధనలక్ష్మి, రేణుక, వెంకటేష్, మురళి, శివకుమార్, రాధాప్రసన్న, దినేష్, సాయిసందీప్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయమూర్తులను సత్కరిస్తున్న బార్ అసోసియేషన్ సభ్యులు

అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి



ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న బీఆర్‌ఎస్ నేతలు

గౌతంనగర్: డివిజన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు తీసుకోవాలని గౌతంనగర్ డివిజన్‌కు చెందిన బీఆర్‌ఎస్ నేతలు శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు. నాయకులు మేకల రాముయాదవ్, అనిల్, సూర్యప్రకాష్, హబీబ్, సిద్దులు తదితరులున్నారు.



ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

మౌలిక వసతులు కల్పించాలి..

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ కౌకూర్ భరత్‌నగర్, ప్రశాంత్‌విహార్ కాలనీలో మౌలికవసతులు కల్పించాలని శనివారం కాలనీవాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో సీసీరోడ్లు, డ్రైనేజీ పైపులైన్లు వేయించాలని, ప్రశాంత్‌విహార్ కాలనీలో విద్యుత్ సమస్యలు, పార్కు అభివృద్ధి తదితర సమస్యలను వినతిపత్రంలో పేర్కొన్నారు. వెంకటేష్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, లక్ష్మణ్‌యాదవ్, రాజేష్, సందీప్‌రెడ్డి, సతీష్, సురేష్, కిరణ్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటును అందించండి

కుషాయిగూడ: డివిజన్ పరిధిలోని ఆలయాల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖను జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి కోరారు. శనివారం ఆమె మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. కుషాయిగూడలో పద్మావతీ వేంకటేశ్వరస్వామి ఆలయం ఎదురుగా అరెకరం స్థలంలో కల్యాణ మండపం నిర్మించి, ఆలయ పరిసరాలను అభివృద్ధి చేయాలని మంత్రిని కోరినట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించారన్నారు.



మంత్రి కొండా సురేఖకు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి

ఘనంగా మాజీ ప్రధాని పీవీ జయంతి



అల్వాల్: మాజీ ప్రధాని పీవీ.నరసింహారావు జయంతి వేడుకలను మాజీ కౌన్సిలర్లు ఎస్ఆర్.ప్రసాద్, ఇందిరాచంద్రశేఖర్ ఆధ్వర్యంలో నేరెడ్‌మెట్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. పీసీసీ డెలికేట్ ఆర్.చంద్రశేఖర్, పి.చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ చిత్రాగోకుల్, శ్రీను, చిర్ర రాజలింగం, యాది, ప్రవీణ్, ప్రేమ్‌కుమార్, మోహన్, సాయి, నరేష్, సాయినాయుడు, నారాయణరెడ్డి, శంకర్, మహేష్‌యాదవ్, నర్సింగ్‌రావు, కృష్ణ, సుధా, కృష్ణచారి, రాజేష్, విజయలక్ష్మి, కోటేశ్వరి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

‘ఎమర్జెన్సీ సమయంలో ప్రజాస్వామ్యంపై దాడులు’



విజయ్‌కుమార్ గద్రేను సత్కరిస్తున్న బీజేవైఎం నేతలు

మల్లాపూర్: బీజేవైఎం తెలంగాణ రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో కన్వీనర్ బాలకృష్ణ అధ్యక్షతన ‘ఎమర్జెన్సీకి 50 ఏళ్లు’ సందర్భంగా శనివారం నాచారం ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో ‘ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ’పై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ తెలంగాణ పూర్వ ప్రచారకులు విజయకుమార్ గద్రే హాజరై మాట్లాడారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో వారు 8 నెలల జైల్లో గడిపిన తమ అనుభవాలను పంచుకున్నారు. డివిజన్ బీజేపీ అధ్యక్షుడు నవీన్‌కుమార్, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్‌రెడ్డి, అభిషేక్‌గౌడ్, రవికాంత్, అమర్‌నాథ్, దయగౌడ్, ఉదయ్, ప్రతాప్‌రెడ్డి, వెంకట్‌నాయక్, భాస్కర్, ఆనంద్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమిపూజ

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ రెండో డివిజన్ పరిధిలో ధరణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోచమ్మ దేవాలయ నిర్మాణానికి శనివారం కాలనీవాసులు ఘనంగా భూమిపూజ చేశారు. ముఖ్య అతిథిగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సుభాష్‌నాయక్, మహిళా అధ్యక్షురాలు దుర్గ, అరుణ, తాండ పరమేశ్వరి, అంజమ్మలు అమ్మవారి ఆలయ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ధరణి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మంచాల ప్రకాష్, జనరల్ సెక్రటరీ తాండ శ్రీనివాస్‌గౌడ్, ట్రెజరర్ చెన్నారెడ్డి, కమిటీ సభ్యులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: 33/11 కేవీ మల్లాపూర్ బెల్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ స్టాండర్డ్ టెల్స్ ఫీడర్ పరిధిలో మల్లాపూర్ పారిశ్రామికవాడలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరాఫరాను నిలపేస్తున్నట్లు ఏఈ నాగరాజు తెలిపారు.


నాచారంలో...

నాచారం విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ చందమామ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని నాచారం ఏఈ తెలిపారు. 11 కేవీ హరియణా స్టీల్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, 11కేవీ దుర్గానగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, ఇండోర్ సబ్‌స్టేషన్ కాకతీయ కర్షక్ ఫీడర్, గౌతమీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 సాయంత్రం 5.30 వరకు, సూరనా ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈ పేర్కొన్నారు.

ఉప్పల్: ఉప్పల్ పారిశ్రామికవాడ నవభారత్ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు.

- 11 కేవీ పారిశ్రామికవాడ జెడ్సీ ఫీడర్ మరమ్మతుల కారణంగా ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు లక్ష్మీనారాయణ కాలనీ, ఈఎస్ఐ ఆసుపత్రి లేన్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

మల్లాపూర్: ఓల్డ్ మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్లో ఎదురుగా ఉన్న రోడ్డులో రూ.52 లక్షలతో చేపట్టిన సీసీరోడ్డు పనులను శనివారం జీహెచ్‌ఎంసీ క్వాలిటీ ఎస్ఈ నిత్యానందంతో కలిసి మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి పరిశీలించారు. సీసీరోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. డీఈ నాగేందర్, రూప, ఏఈ స్రవంతి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రామారావు స్థానికులు వాసుగౌడ్, దయాకర్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, నాగరాజుగౌడ్, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.